సరిగ్గా వుదయం 10.50 నిమిషాలైంది.

విక్టోరియా టెర్మినల్ రైల్వేస్టేషన్ నుంచి బ్లాక్ అంబాసిడర్ కారు బయలుదేరింది.

ఆ కారు వెనక సీట్లో-

కుమారస్వామి, నర్సింహ మధ్యన వెనక్కి చేరబడి పడుకుంది లక్ష్మి. ముందు సీట్లో డ్రైవర్, ఆ పక్కన యాభైఏళ్ళ వ్యక్తి కూర్చున్నాడు.

చంపక్‌లాల్ ఆషామాషీ కేసుల్ని పంపించడు నాకప్పుడే తెల్సు" లక్ష్మి వైపు చూసి ముసి ముసి నవ్వుతూ అన్నాడు అతను.

అతని విచిత్రమైన వేషధారణవైపు ఆశ్చర్యంగా చూస్తున్నాడు నర్సింహ.

"గురూ! ఈడు ఆడోడంటావా, మగోడంటావా?" సందేహంగా కుమారస్వామి చెవిలో అడిగాడు నర్సింహ.

"వూళ్ళో అంతే ఎవర్నీ వెంటనే పోల్చుకోలేం" అన్నాడు కుమారస్వామి.

"స్టేషన్ దగ్గర ఈ పిల్లని నీ కప్పగించేసి, వెంటనే వెనక్కొచ్చేమన్నాడు చంపక్‌లాల్. మమ్మల్నెందుకు తీసికెళ్తున్నావు?" అడిగాడు నర్సింహ.

ఆ ప్రశ్న అడిగిన నర్సింహ వైపు విచిత్రంగా చూశాడతను.

"పిల్ల నిఖార్చయిందో, కాదో తేల్చుకోవద్దూ. ఆ తరువాత మిమ్మల్ని పంపించేది"

"అంటే?" అడిగాడు నర్సింహ.

"బొంబాయి సంగతి నీకు తెలీదులా వుంది. డాక్టర్‌కి చూపించాల.

కన్యో, కాదో తేల్చాల.......గ్రేడ్ సెపరేషన్ చెయ్యాల......." చెప్పుకుపోతున్నాడతను.

లక్ష్మి ఎదురుగానే ఈ బేరసారాలన్నీ జరుగుతున్నా వాటిని ఏమాత్రం తెల్సుకోలేని పరిస్థితుల్లో-

మసక, మసక వెల్తురులాంటి మగత మత్తులో-

తను ఎక్కడుందో, ఎటు వెళ్తుందో తెలీని స్థితిలో వుంది లక్ష్మి.

*   *   *   *   *

అచ్యుతముని........

యాభై ఆరేళ్ళ అచ్యుతముని పాలల్లోంచి తీసి, పనస తొనలతో అద్దినట్టుగా నిగనిగలాడుతుంటాడు.

పట్టులాల్చీ, పట్టు పంచ, మెడలో రుద్రాక్షలు, ఖరీదైన వుంగరాలు, నుదుటబొట్టు, గిరజాల జుత్తు.

విశాలమైన నుదురు ఆ నుదురు మీద మెరిసే విభూతిరేఖలు మధ్యన రూపాయి బిళ్ళంత

కలకత్తా నుంచి అప్పుడే బొంబాయి వచ్చిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం లోంచి దిగిన-

అచ్యుతముని ఎయిర్‌పోర్టు లాండ్‌లోకి అడుగుపెట్టాడు.

అచ్యుతమునిని దూరం నుంచి చూడగానే రెండు చేతుల్తో నమస్కరించి ముందుకెళ్ళాడు జనమేజయరావు.

కుడి చెయ్యెత్తి ఆశీర్వదించాడు ఆచ్యుతముని.

మరో రెండు క్షణాల్లో కారు ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరింది.

"వాట్ జనమేజయ! ఎలా వుంది బొంబాయి?"ముందు సీట్లో కూర్చున్న జనమేజయరావు వైపు చూస్తు అడిగాడు అచ్యుతముని.

"కృపానంద దేశ్‌ముఖ్‌తో చిన్న పని పడింది ప్రస్తుతం దేశ్‌ముఖ్ బొంబాయిలోనే వున్నారు" చెప్పాడు జనమేజయరావు.

"ఏంటా పని......?"

చెప్పాడు జనమేజయరావు.

"ప్రైమినిష్టర్ చెబితేనే వినని మనిషి,సో పవర్ ఫుల్. అప్పటికీ ప్రైమ్మిష్టర్‌తో చెప్పి పద్మవిభూషణ్ యిప్పించాను. బిరుదు తీసుకున్నాడు గానీ మన పని చెయ్యలేదు" నెమ్మదిగా అన్నాడు అచ్యుతముని.

"ఈసారి మీరెలా మేనేజ్ చేస్తారో తెలీదు. దేశ్‌ముఖ్ చేత మనం పని చేయించగలిగితే, మన ఆశ్రమానికి పదికోట్లు నెట్ ఎమౌంట్ ఫండ్స్ వస్తాయి.

ఆంధ్రాలో మన ఏక్టవిటీస్‌కి అంకురార్పణ జరుగుతుంది......"

చెప్పాడు జనమేజయరావు.

"అవును! అంధ్రాలో మన యాక్టివిటీస్‌ని స్టార్ట్ చేయాల్సిన అవసరం వుంది" రుద్రాక్షలు సర్దుకుంటూ అన్నాడు అచ్యుతముని.

కారు నారీమన్ పాయింటు రోడ్డు మీదుగా వెళుతోంది.

"ఇంకా?" అడిగాడు అచ్యుతముని.

"మన నర్సరీకి మంచి మొక్కల్ని తెప్పించాను మీరొరక సారి చూస్తే చాలు" నవ్వుతూ చెప్పాడు జనమేజయరావు.

"కాయ మొక్కలా? పళ్ళ మొక్కలా?" హుషారుగా అడిగాడు అచ్యుతముని.

"కాయ మొక్కల మీద కాన్సన్ ట్రేట్ చేయమన్నారుగదా! అతికష్టమ్మీద పది కాయ మొక్కల్ని సంపాదించాను"

"గుడ్......గుడ్.....ఎలాంటి నేలలో వేసిన వాడకుండా వుండేవి కాయ మొక్కలు, లేత మొక్కలే" కామెంట్ చేశాడు అచ్యుతముని.

కారు బాంద్రా ఏరియాలోని లాండ్స్ ఎండ్‌రోడ్డులో ఓ గెస్టుహౌస్ ముందాగింది

*        *        *     *        *              *        *     *

రాత్రి పదిగంటలైంది.

షాండిలియర్ వెలుగుల్లో విశాలమైన హాలు ఇంద్రభవనంలా మెరిసిపోతోంది.

ఆ హాలు మధ్యన వెండి ఉయ్యాల వూగుతుంది.

ఆ ఉయ్యాల్లో కూర్చున్న వ్యక్తి అచ్యుతముని! ఆ పక్కన నలభై ఏళ్ళ మహిళ అతనికి ఆకు, వక్కని అందిస్తోంది.

ఆ మహిళ పేరు కుశాలి! కుశాలి అచ్యుతముని నర్సరీకి ఇన్‌చార్జి.

“మొత్తం వంద మొక్కలు దొరికాయి యాభై మొక్కల్ని నేనే ఏరిపారేశాను.

మిగతా యాభైని మూడు గ్రూపులుగా చేశాను. మీరొక్కసారి చూసి ఎక్కడకు ఎక్స్‌పోర్ట్ చేయమంటే అక్కడకు చేస్తాం” చెప్పండి కుశాలి.

“నీకు బొట్టు చిన్నది.........బొడ్డు పెద్దది కుశాలీ.......! అరగంటనుండి మొక్కలను వర్ణించడమే తప్ప, చూపించడంలేదే?” నవ్వుతూ అన్నాడు అచ్యుతముని.

“ఊరించి చూపెడదామని..........”లేచి నిలబడింది కుశాలి అదే సమయంలో ఆమె నడుంకివున్న వెండి తాళాలగుత్తి చప్పుడు వింతంగా వినిపించింది.

అయిదు నిమిషాలు గడిచాయి.

“మొక్కలొస్తున్నాయి చూడండి........” పక్కనున్న గదిలో నుండి బయటికొస్తూ అంది కూశాలి.

వరసగా ముప్పై, ముప్పై అయిదేళ్ళ మధ్య వయసులో  వున్న అమ్మాయిలు ఆ హాలో కొచ్చి అచ్యుతమునికి ఎదురుగా, భయం భయంగా నుంచున్నారు.

ఉయ్యాల్లోంచి లేచి వరసగా వాళ్ళముఖాల వైపు, శరీరం వైపు పరీక్షగా చుస్తూ ఆ చివరనుంచి ఈ చివరవరకూ నడిచాడు ఇద్దరు ముగ్గురిని కొన్ని ప్రశ్నలు వేశాడు.

“వీళ్ళందరూ ప్రేమల మోసపోయినవాళ్ళు, పెళ్ళిచేసుకుని మోసపోయినవాళ్ళు.......” చెప్పింది కుశాలి.

ఒక్క క్షణం అలోచించాడు అచ్యుత్‌ముని.

“వీళ్ళను మన సీ గ్రూప్ ఏజెంట్సు దగ్గరికి పంపించు” చెప్పాడు అచ్యుతముని.

మొదటి బ్యాచీ వెళ్ళిపోయింది.

రెండో గ్రూప్ వచ్చింది. ఇరవై అయిదు, ముప్పై ఏళ్ళ మధ్య నున్న అమ్మాయిలు వాళ్ళు.

వాళ్ళనెక్కడికి పంపించాలోచెప్పాడతను.

ఆ గ్రూప్ వెళ్ళిపోయింది.

మూడో బ్యాచీ! పదిహేనేళ్ళు, పాతికేళ్ళ మధ్యనున్న అమ్మాయిలు మొగ్గల్లాంటి మొక్కలు!

ఒక్కొక్కరూ బెదురు కళ్ళ చూపులతో లోనికొస్తున్నారు. ఆ వయసు వాళ్ళంటే కష్టమర్లికే కాదు, అచ్యుతమునికి కూడా క్రేజీయే!

వరసగా ఒక్కొక్కరినీ పరీక్షిస్తున్న అతను ఒక లేత మొగ్గ్గ దగ్గర ఆగిపోయాడు.

ఆ లేత మొగ్గ-

లక్ష్మి..........!!

"ఆంధ్రా మొక్క! ఫ్రెషంటే ఫ్రెషే! లక్ష ఖర్చయింది" చెప్పింది కుశాలి

లక్ష్మి ముఖం వైపు, విశాలమైన కళ్ళ వైపూ, ముక్కు వైపు, పెదవులవైపు, కంఠం వైపు, వంటి ఛాయవైపూ చూస్తున్నారు అచ్యుతముని.

"నీ పేరు?" అడిగాడతను.

చెప్పలేదు లక్ష్మి

"చెప్పు! మనలాంటి వాళ్ళకు దేవుడాయన" అంది కుశాలి.

ఆ మాటకు తలెత్తి చూసింది లక్ష్మి.

"మరి .......నాలుగు చేతుల్లేవేం?" నెమ్మదిగా అడిగింది లక్ష్మి.

"నాలుగు చేతులు......" ఆ మాటకు నవ్వాడు అచ్యుతముని.

"గుడ్.....భలే ప్రశ్న వేశావే పిల్లా! తెలివైన దానివే......! శక్తి, యుక్తి, అధికారం, అహంకారం ఈ నాలుగు చేతులతో ప్రపంచాన్ని పాదాక్రాంతమ చేసుకున్న అధునిక దేవుడు..... ఈ అచ్యుతముని........" గర్వంగా అన్నాడు అచ్యుతముని

"పంపించేయమంటారా?" ప్రశ్నించింది కుశాలి

"ఈ అమ్మాయిని తప్ప....."

అశ్చర్యంగా చూసింది కుశాలి అతని వైపు.

అందరు అమ్మాయిలూ వెళ్ళిపోయారు. ఒక్కలక్ష్మి తప్ప!

శిలావిగ్రహాన్ని పరిశీలిస్తున్నట్లుగా పరిశీలిస్తున్నాడు లక్ష్మి!

అంతవరకూ అందరినీ చూసి భయపడిన లక్ష్మి అతన్ని చూసి ఎందుకో భయపడలేదు.

కొన్ని గంటలనుంచి ఆమె మనసులో మెదులుతున్న ప్రశ్న బైటకొచ్చింది.

"నన్ను మా ఇంటికి ఎప్పుడు పంపిస్తారు?"

అమాయకమయిన హృదయంలోంచి వచ్చిన అమాయకమయిన ప్రశ్న!

"ఇంటికా? పంపిస్తాను......నేను చెప్పినట్టుగా వింటే! వింటావా?"

బొమ్మలా తలూపింది లక్ష్మి

అప్పటికే ఒక నిర్ణయానికొచ్చేశాడు అచ్యుతముని.

"అయితే ఈ క్షణం నుంచీ నీ పేరు లక్ష్మి కాదు! నిశాంత........"

"నిశాంతా?" ఆశ్చర్యపోయింది లక్ష్మి.

"చీకటిలోంచి వెల్లువలా పొడుచుకొచ్చిన వెలుగు నిశాంతా! కొన్ని సంవత్సరాలనుంచి నేనొక శక్తివంతమైన ఆయుధం కోసం గాలిస్తున్నాను. ఇన్నాళ్ళకు నా అన్వేషణ ఫలించింది. నాకు దొరికిన ఆయుధానివి నువ్వే నువ్వే........." ఉయ్యాల్లో కూర్చుని విలాసంగా లక్ష్మి వైపు చూశాడు అచ్యుతముని.

అతి శక్తివంతుడైన అతను, ఒక అనామకురాలైన పల్లెటూరి అమ్మాయిని చూసి ఉత్తేజితుడవడం, ఆ అమ్మాయితో మాట్లాడటం.........

అంతా ఒక వింతగా వుంది కుశాలికి!

కుశాలి మనోభావం అర్థ మైనట్టు ఆమె వైపు చూశాడు అచ్యుతముని

"జనమేజయరావుని ఒకసారి రమ్మను"

మరో రెండు నిమిషాల తర్వాత జనమేజయరావు లోనికొచ్చాడు.

"ఈ క్షణం నుంచి లక్ష్మి......లక్ష్మి కాదు.......! నిశాంత ......నీకు నెల రోజులు టైమిస్తున్నాను. నువ్వేం చేస్తావో, ఎలా చేస్తావో నాకనవసరం!
పేరు మార్చుకున్న లక్ష్మి రూపురేకలు మారిపోవాలి! రాయిలాంటి లక్ష్మి శిల్పం కావాలి...... చెయ్యగలవా?" సూటిగా ప్రశ్నించాడు అచ్యుతముని.

చేయగలవన్నట్లుగా తలూపాడు జనమేజయం

"కానీ.......ఎందుకీ శ్రమ?" సందేహిస్తూనే అడిగాడు జనమేజయం వున్నాడు అతని మనసు పొరల్లో ప్రజ్వరిల్లుతున్న పగ, ప్రతీకారాలు అతని కళ్ళలో ఎతుపు జీరగా చోటుచేసుకున్నాయి.

"ఎన్నో ఏళ్ళుగా నా మనసు పొరల్లో రగులుతున్న ప్రతీకార జ్వాలకు అంకురార్పణ చేస్తున్నాను. అందుకు నాకో ఆయుధం కావాలి ఆ ఆయుధమే నిశాంతగా మారనున్న లక్ష్మి....

నేటి లక్ష్మి రేపటి నిశంత. రేపటి నిశాంత దేశ్ముఖ్ కి అవసరం దేశ్ముఖ్ నిశాంత ద్వారా మహంత కొడుకుని సర్వనాశం చేస్తాడు.

"నాకిద్దరు శత్రువులు. ఇద్దర్నీ ఎదుర్కోవటానికి నాకున్న బలం చాలదు. అప్పుడేం చేయాలి? ఆ శత్రువుల్ని ఒకరి మీద కొకర్ని వుసిగొలపాలి. ఆ పోరాటంలో ఒకరు హతమయితే ఒకరే మిగులుతారు ఆ ఒకర్ని దెబ్బతీయగల శక్తి నాకుంది. లక్ష్మి చాలా తెలివిగలదని మొదటి చూపులోనే గ్రహించాను సానబడితే అణ్వాయుధంగా మారిపోగలదు.

ఆమెకున్న ఏకైక సమస్య పేదరికం దాన్ని దేశ్ముక్ పోరాడతాడు........అర్థ మైపోలేదా? నవ్వుతూ, పళ్ళు కొరుకుతూ అన్నాడు అచ్యుత్ ముని.

తున్నారని మహంతకుగాని, ఇటు దేశ్‌ముఖ్‌కిగాని తెలిస్తే వార్ని క్షణాల్లో భస్మం చేయగల సత్తావున్నవాళ్ళు వాళ్ళిద్దరూ.

వాళ్ళిద్దరితో తలపడుతున్న అచ్యుతమునిని చూసి తొలిసారి భయపడ్డాడు జనమేజయ

ఒకప్పుడు మహంత, అచ్యుతముని,దేశ్‌ముఖ్ ఒక వ్యాపారంలో భాగస్వాములనే వరకే జనమేజయకు తెలుసు. ఆపైన వారి మధ్య ఏ అగ్ని రాజుకుందో తెలీదు.

"మరి వారితో మీరు సఖ్యంగానే వుంటున్నారు గదా?" అడిగాడు జనమేజయ.

"ఫలానా వాడు తనకు శత్రువని తెలిస్తే, ఎవరైనా ఆ శత్రువుకొట్టబోయే దెబ్బని కాసుకొనేందుకు అప్రమత్తంగా వుంటారు. అదే మిత్రుడని నమ్మితే?" అంటూ పెద్దగా నవ్వాడు అచ్యుతముని.

* * * * * * * *

నిశాంతగా మార్చబడిన లక్ష్మికి రాత్రంబివళు ట్రైనింగ్ ఇవ్వటం ఆరంభమైంది

నిశాంత వేషభాషలు, రూపురేఖలు, ప్రవర్తన అన్నీ అచ్యుతముని సూచనలమేరకు చకచకా జరిగిపోతున్నాయి.

రోజులు గడుస్తున్న కొద్దీ నిశాంత పదునుదేరిపోతోంది.

నిశాంతకు అదంతా థ్రిల్లింగ్‌గా వుంది.

బొంబాయి తీసుకొచ్చి తనకిప్పిస్తానన్న జాబ్ అదేనేమోనని తొలుత భావించింది నిశాంత.

ఏది ఏమైనా గంగిరెడ్డిపల్లి పేదరికం కన్నా ప్రస్తుత తన జీవితం బాగానే సుఖంగానే వుందని భావిస్తున్న నిశాంత వారాసించిన టైమ్‌లోనే అన్నీ నేర్చేసుకుంటోంది.

బొంబాయి ఎలా వచ్చిందో తనకే తెలీదు.

వచ్చాక తమ చుట్టుపక్కల ఊర్లలో అప్పుడప్పుడు అదృశ్యమైపోయే ఆడపిల్లలు ఏమైపోతారో, ఎక్కడ తేలతారో అర్థం చేసుకుంది తనని అలాంటి నరకకూపంలోకే నెడతారని తొలుత భయపడింది.

అలా తను నెట్టబడబోవటం లేదని ఆ తరువాత తెలుసుకుంది. అందుకు కారణం అచ్యుతముని అని కూడా తెలుసుకుంది.

మరొకటి కూడా తెలుసుకుంది.

తనక్కడి నుండి పారిపోయే ప్రయత్నం చేయటం తన ప్రాణం మీదకు తెస్తుందని.

ఒకటే మొండి ధైర్యానికొచ్చింది. ప్రపంచంలో ఏ సమస్య అయినా పేదరికం, ఆకల్ని కన్నా పెద్దవికావనే ధైర్యం అది.

అందుకే వాళ్ళు చెప్పినట్లు వినడానికి నిర్ణయించుకుంది

* * * * * * * *

బొంబాయి.

జుహూ బీచ్ ఏరియాలోని శివసాగర్ ఏస్టేట్ రోడ్డు.

అతి విలాసవంతమైన ఆ ప్రాంతంలో బీచ్ రోడ్డుకు కుడి ప్రక్కన చాక్లెట్ కలర్లో వుందా భవనం.

నిలువెత్తు గోడల మధ్య పెద్ద ఇనపగేటు, ఆటూ ఇటూ తిరుగుతున్న గూర్ఖా.

గేటుకి మెయిన్ బిల్డింగ్‌కి మధ్య అందమైన గార్డెన్, పోర్టిలో........

బిల్డింగ్ వెనక స్విమ్మింగ్ ఫూల్, అ బిల్డింగ్‌కి నాలుగువైపులా ఇరవై నాలుగుగంటలూ గస్తీ
తిరిగే గార్డ్సు......